నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
1 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

- దేశంలోనే 64 లక్షలమందికి
- పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్ర ఒక్క ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు
- నాకు ప్రజలే హైకమాండ్,
- నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే
- యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి







**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందిజేత- స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రి**

లబ్ధిదారులు తలారి శారమ్మ,

మిగతా 3వ పేజీలో






## వైభవంగా సాగుతోన్న ధనుర్మాస మహోత్సవాలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో ఈనెల 16వ తేదీ నుండి జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. త్రిదండి చిన్ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరుగుతున్నటువంటి ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా 16వ రోజు మంగళవారం 16వ పాశురాన్ని శ్రీ స్వామి వారు వివరించారు. అనంతరం గోదాఅమ్మవారికి అష్టోత్తరం, తీర్థప్రసాద గోష్టి, మంగళ శాసనముతో పూజాది కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. హైదరాబాద్, మచిలీపట్నం, నగరి, హిందూపురం ప్రాంతాల నుంచి సుమారు 230 మంది భక్తులు గోదా అమ్మవారికి సారె ను సమర్పించారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి సారెను సమర్పించిన భక్తులకు మంగళశాసనం అందించారు. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ మెడికల్ బోర్డు చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ రావు విచ్చేసి స్వామి వారి మంగళశాసనాలు అందుకున్నారు.. అనంతరం చిన జీయర్ స్వామి మంతెన సత్యనారాయణరాజు ప్రకృతి వైద్యశాలకు విచ్చేసి సత్యనారాయణ దంపతులకు మంగళశాసనం అందించారు.

## శాలువాలు వద్దు.. పెన్ను, పుస్తకం ముద్దు - ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న అనగా బుధవారం శ్రీశైలం రోడ్డు నందు గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి ర్యాలీగా బయలుదేరి నెహ్రూ నగర్ లోని వి.వి.ఎన్ గార్డెన్స్ కల్యాణ మండపం నందు నూతన సంవత్సర వేడుకలకు చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలకు హాజరుకానున్న కూటమి నాయకులు, కార్యకర్తలు తనను సత్కరించేందుకు శాలువాలు, పుష్పగుచ్చాలకు ప్రత్యామ్నాయంగా పెన్ను, పుస్తకాలను తీసుకురావాలని కోరారు. పెన్ను పుస్తకాలు అందజేయడం ద్వారా విద్యార్థులకు వాటిని అందజేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిర్ణయం వివేకవంతమైనదని స్థానిక ప్రజలకు కొనియాడుతున్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వెంకటరమణ సేవలు ప్రశంసనీయం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ రామిశెట్టి వెంకట రమణ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది ఆయనకు వీడ్కోలు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వెస్ట్ సబ్ రిజిస్ట్రార్ బుచ్చిరాజు, సీనియర్ దస్తావేజు లేఖరి వజ్రాల రామలింగాచారి, పలువురు డాక్యుమెంట్ రైటర్లు తదితర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించిన పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను గ్రామ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య గ్రామ సర్పంచ్ జంగా సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్సీ కాలనీలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చదవాది సాంబయ్య నివాసంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు హాజరై ముందుగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో గ్రామంలో నిన్న అభివృద్ధి పనులను నిర్వహించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు బొమ్మ రవి, బొమ్మ వెంకటేష్, చలువాది సాంబయ్య, గంగాధర్, ఉప్పు కొండలు, లంకమల్ల వెంకటేశ్వర్లు రాయుడు వాసం అచ్చయ్య, పోలే పెద్ద జానయ్య, మంచి గురువారావు, మంచి నాగేశ్వరరావు, శంకర శెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు,

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం

### జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజల భూ సంబంధిత సేవలు, సమస్యలు, ఫిర్యాదులను వారి వద్దకే వచ్చి పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని, ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలోని ఏవీకే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా , అసిస్టెంట్ కలెక్టర్ పొవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలసి పాల్గొన్నారు. సదస్సులో అర్జీలు తీసుకుంటున్న విధానాన్ని , ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియను , గ్రామ మ్యాపులను , రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటిని రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి చూసి వారి అర్జీ లపై రిమార్కులు నమోదు చేసి వాటిని ఆన్లైన్ లో నమోదు చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ, నివాస స్థలాలపై, రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను , నిషేధిత భూముల సమస్యలను , మ్యూటేషన్ , అడంగల్ , సర్వే , భూ రికార్డులలో సవరణకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందని ఫిర్యాదుదారులకు తెలిపారు. డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన రెవెన్యూ సదస్సులలో సుమారు 3452 అర్జీలు రావడం జరిగిందన్నారు. ఈ రోజు బుర్రిపాలెం సదస్సులో 16 అర్జీలు అందాయన్నారు. ముఖ్యంగా రీ సర్వేలో రెవెన్యూ పరంగా చాలా సమస్యలు వున్నాయని , ల్యాండ్ రికార్డులు, ఆన్లైన్ లో అప్ లోడ్ కాకపోవడం, రీ సర్వే , అడంగల్ సమస్యలు, రెవెన్యూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున గ్రామంలో రెవెన్యూ పరంగా ఎటువంటి సమస్య ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఒక నెలలోపు ఫిర్యాదులను పరిష్కరించి ప్రతి ఒక్క గ్రామంలో కూడా రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు దాదాపు 95 శాతం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదులు పరిష్కరించే విధానంలో శిక్షణ ఇచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నామని , ప్రజలు రెవెన్యూ సదస్సులలో పెద్ద ఎత్తున పాల్గొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా బుర్రిపాలెం గ్రామంలో అన్నవరపు లక్ష్మీ , నిడమానూరు కనకదుర్గ, కొమ్మూరు సీతామహాలక్ష్మీ లకు ఎన్ టీ ఆర్ భరోసా ఫించన్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అందించారు. ఈ కార్యక్రమంలో బుర్రిపాలెం సర్పంచ్ పరుచూరి విజయ లక్ష్మీ , పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మి , దేవాదాయ శాఖ ఈఓ టి.శివారెడ్డి , యంపీటీసీ గోపిశెట్టి రమాదేవి, తెనాలి తహశీల్దార్ గోపాల కృష్ణ , విఆర్ఓ కుమార్ బాబు , పంచాయితీ సెక్రెటరీ ఇంద్రజ, మహిళా పోలీస్ భార్గవి , సచివాలయ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ విధానం : మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రణాళిక బద్ధమైన సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నందివెలుగు గ్రామం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. తొలుత నందివెలుగు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నందివెలుగు గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలనందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇటీవల భర్త చనిపోయిన పలువురు మహిళలకు తొలిసారిగా స్పౌస్ పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని జనవరి రెండో తేదీ నుండి వారోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధూళిపాల పవన్ కుమార్, ఎంపీడీవో అత్తోట దీప్తి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 3,4,5, వార్డు లలో పర్యటించి ఫెంక్షన్ పంపిణీ తీరును పరిశీలించి, లబ్ధిదారులకు ఫెంక్షన్ అందజేశారు. అదేవిధంగా, గాంధీ ఇర్విన్ పార్క్, కవిరాజ పార్క్ లను పరిశీలించారు. కవిరాజ పార్క్ అభివృద్ధికి 20 లక్షల నిధులు కేటాయించి, అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో, రైతులకు అవసరమైన ఎరువులు, సకాలంలో పంపిణీ జరగక పోవడంపై ఆరా తీశారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని, ఎరువులు పంపిణి విషయంలో, జాప్యం లేకుండా చూస్తామన్నారు. ఆయన వెంట వివిధ విభాగాల అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

# నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లా, జిజిహెచ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎయిర్ క్వాలిటి టెస్టింగ్ పాయింట్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్)లో భాగంగా గుంటూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే జెకెసి కాలేజి రోడ్, బ్రాడీపేట 4వ లైన్ లో ఎండ్ టు ఎండ్ వరకు బిటి లేయర్ తో నూతన రోడ్లను నిర్మాణం చేశామన్నారు. నగరంలో వాయు కాలుష్య పరిశీలనకు ట్రావెలర్స్ బంగ్లా, జిజిహెచ్, ఆటోనగర్ ఏపిఐఐసి భవనం, నలంద నగర్ ల్లో ఎయిర్ క్వాలిటి టెస్టింగ్ పాయింట్స్ ఏర్పాటు చేశామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఆయా పాయింట్స్ నుండి సేకరించిన శ్యాంపిల్స్ మేరకు కాలుష్య నియంత్రణకు జిఎంసి తగు చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే నగరంలో ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం, రోడ్ల నిర్మాణ పనుల సమయంలో దుమ్ము రాకుండా నీటిని చల్లడం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, కోఆర్డినేటర్ కోమలి, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం







(మొదటి పేజీ తరువాయి)

ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

**పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే**

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళు_తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

**గాడి తప్పిన పాలనను పట్టాలెక్కిస్తున్నాం**

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు. గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి.

**గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి**

పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ సంవత్సరం కృష్ణా నదికి వచ్చిన వరదలతో 800 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి - గోదావరి నుంచి 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టి బనకచర్లకు తరలిస్తే మన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము.

**కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేము. వారు పార్టీ కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. టీడీపీ సభ్యత్వాలు 90 లక్షలు దాటడం రికార్డు. 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ అభివృద్ధి అందించడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పింఛన్ల పంపిణీ అనంతరం యలమందల గ్రామంలోని కోదండ రామాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

**చంద్రబాబు పాలనలో సంక్షేమం**

రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుంది ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నరసరావుపేట నియోజకవర్గం ఎల్లమంద గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చే సందర్భంగా జరిగిన సభలో జీవి ఆంజనేయులు మాట్లాడాలి. జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ధ్వంసం అయిందని విమర్శించారు. అన్ని రంగాల్లో ప్రగతి పూర్తిగా అడుగంటి పోయిందని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఈ ఆరు నెలల కాలంలో చేసిన ప్రగతిని జీవీ కొనియాడారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు



- ముద్దాయి వద్ద నుండి స్కూటీ, సెల్ఫోన్, డబ్బులు స్వాధీనం
- వెల్లనించిన ఎస్ డి పి ఓ సిహెచ్. మురళీకృష్ణ

**పెదకాకాని,మేజర్ న్యూస్:-** ఈనెల 28న నంబూరు లో జరిగిన వివాహిత హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్ డి పి ఓ సిహెచ్ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలు షేక్. మల్లిక(31) గత 15 సంవత్సరాల క్రితం మొదటి భర్తతో వివాహం జరిగిందని, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. అనంతరం పెళ్లయిన 7 సంవత్సరాలకు మనస్పర్ధలు వచ్చి విడిపోయి పిల్లలను మొదటి భర్త వద్ద ఉన్నట్లు తెలిపారు. అనంతరం నంబూరు గ్రామానికి చెందిన కారుమూరి ప్రేమ్ కుమార్ ను ప్రేమించి పెళ్లి చేసుకొని గుంటూరు బాలాజీ నగర్ లో కాపురం ఉన్నట్లు తెలిపారు.అప్పట్లో షేక్ అబ్దుల్ రహిమాన్ తో అక్రమ సంబంధం ఏర్పరచుకుని ముద్దాయి రూ.15 లక్షలు ఇచ్చాడని తెలిపారు. 9 నెలల క్రితం నంబూరు గ్రామంలో కాపురం ఉండగా ముద్దాయి అబ్దుల్ రహమాన్ నంబూరు లోని ఇంటి వద్దకు వెళ్లాడని, మా ఇంటికి రావద్దని, నీకు నాకు ఎటువంటి సంబంధం లేదని, మా గ్రామంలో నాగబాబుతో కలిసి ఉంటున్నానని మృతురాలు హెచ్చరించినట్లు తెలిపారు. దీంతో వశీకరణం చేసుకొని సొంతం చేసుకోవాలని, లేదంటే కాళ్లు చేతులు పడిపోయే విధంగా చేయాలని ఆలోచనతో భూత వైద్యుడైన షేక్ జనాబ్ అహ్మద్ ను కలిసి వశీకరణం చేయాలని తెలిపారని, మృతురాలు వద్దనుండి వెంట్రుకలు, అండర్ వేర్, బ్రా డ్రెస్ తీసుకొని ఇవ్వాలని తెలిపారని, అదేవిధంగా చేసిన వశీకరణ ఆపకపోవడంతో హత్య చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. భూత వైద్యంతో చేతులు కలిపి అతని ద్వారా ఎర్రబెల్లి కాజా రసూల్, మానిపాటి స్వప్న లతో కలిసి రూ. 3 లక్షలు సుపారి తీసుకొని చున్నీతో హత్య చేసినట్లు వెల్లడించారు. పెదకాకాని సిఐ నారాయణస్వామి చాకచక్యంతో వ్యవహరించి ముద్దాయిలను మంగళవారం మధ్యాహ్నం అరెస్టు చేసినట్లు తెలిపారు. మంగళగిరి టౌన్ సిఐ వినోద్ కుమార్, పెదకాకాని ఎస్సై మీ రాజ్, రాజేంద్ర బాబు, శ్రీనివాసరావు సుధాకర్,ఇర్ఫాన్,శ్రీనివాసులు సీఐ నారాయణ స్వామికి సహకరించినట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డులు రెండు నెలలు పొడిగింపు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల ను మరో రెండు నెలలపాటు పొడిగిస్తున్నట్లు సమాచారం మంగళవారం తెలిపారు.ఎడిటర్లు, బ్యూరో లకి 2023, 2024 సంవత్సరాలకు తేది.31-12-2024 కాలపరిమితితో ముగియనున్న అక్రిడిటేషన్ల కాలపరిమితిని మరొక రెండు నెలలు అనగా 2025 జనవరి 01 నుంచి ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తూ సంచాలకులు , సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు ఉత్తర్వులు జారీ చేశారు. . కావున గతంలో గుంటూరు జిల్లాలో అక్రిడిటేషన్లు పొంది ఆయా మీడియా సంస్థల్లో ప్రస్తుతం పని చేస్తున్న పాత్రికేయుల పేర్లతో కూడిన తాజా జాబితాను మీడియా సంస్థలు 2025 జనవరి 2 వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లా గుంటూరు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, వారి కార్యాలయంలో అందజేయాలి కోరారు. . ఆ జాబితాను కలెక్టర్ ఛైర్మన్ , జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ, గుంటూరు వారి ఆమోదంతో రీజినల్ మేనేజర్, ప్రజా రవాణా, గుంటూరు వారికి బస్సు పాసుల పొడిగింపుకు , అక్రిడిటేషన్ కార్డులపై స్టిక్కర్ అంటించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు హాస్పిటల్ అధినేత డా. చింతలపూడి అశోక్ కుమార్ గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్క కుటుంబంలో ఆయిరా ఆరోగ్యాలతో పాటు సుఖ సంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ న్నాను, ముఖ్యంగా మన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ నూతన సంవత్సరం నూతన ఉత్సాహం నింపాలని కోరుకుంటున్నాను, ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త, నాయకులు నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను బలంగా ఇంకా ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను. గురజాల నియోజకవర్గంలో ముఖ్యంగా 7 రంగాలలో వెనకబడి ఉన్నది. 1, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ 2, అన్ ఎంప్లాయిమెంట్ 3, అగ్రికల్చర్ ఛాలెంజెస్ 4, హెల్త్ సెక్టార్ 5, ఎడ్యుకేషన్ సెక్టార్ 5, వాటర్ స్కేల్ సిటీ తో పాటు, లేకాప్ రిప్రి%శీ%డేషన్ ఈ ఏడు రంగాలలో రానున్న నూతన సంవత్సరంలో మన గురజాల నియోజకవర్గం ఇంకా అభివృద్ధి పదంలో దూసుకెళ్లి, అందరికీ సుఖసంతోషాలు కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## మండలంలో 95% పెన్షన్ పంపిణీ



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 90 శాతం పంపిణీ పూర్తి అయ్యాయని ఇన్చార్జి ఎంపీడీవో డి వెంగళరావు తెలిపారు. జనవరి పెన్షన్లు ఒకరోజు ముందుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రమైన మాచవరంలో కొత్త పెన్షన్ ను మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్ చేతుల మీదగా పంపిణీ చేయించారు. మండల స్థాయి అధికారులను గ్రామాలు కేటాయించి, సచివాలయం సిబ్బందితో అందరికీ పెన్షన్లు సకాలంలో అందే విధంగా చూడడం జరిగింది.ఇటీవల శివరాత్రి వెంకటేశ్వర్లు పెన్షన్ లబ్ధిదారుడు మృతి చెందగా అతను భార్యకు కొత్తగా పెన్షన్ వెంటనే మంజూరు అయింది. ఇటీవల ముఖ్యమంత్రి ఇచ్చిన జీవో ప్రకారం భర్తకు పెన్షన్ వస్తుండగా భర్త మరణించినట్లయితే భార్యకి ఆ పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని జీవో రావడంతో ఆమెకు పెన్షన్ మంజూరు అయింది. పెన్షన్ అందించిన వారిలో మాచవరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది సైదా తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పిలుస్తుంది



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని కొత్త గణేషుని పాడు., మల్లవోలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ పంటలను పరిశీలించి వివిధ పంటలలో యొక్క యాజమాన్యాన్ని రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో రబీ పొగాకు పంట గురించి వివరించడం జరిగింది.గాలి, అగ్ని మరియు ఫ్లూ ద్వారా క్యూరింగ్ చేసే మూడు అత్యంత సాధారణ పద్ధతులు. నాల్గవ పద్ధతి, సన్ క్యూరింగ్, సుగంధ రకాలతో మరియు పరిమిత స్థాయిలో గాలి-నయం చేయబడిన రకాలతో సాధన చేయబడుతుంది. క్యూరింగ్ అనేది నాలుగు ముఖ్యమైన దశలను కలిగి ఉంటుంది: విల్టింగ్, పసుపు, కలరింగ్ మరియు ఎండబెట్టడం. అలాగే ఖరీఫ్ వరి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యడం జరుగుతుందని, కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బి.సతీష్, చల్లగుండ్ల నరసింహారావు, మరియు గ్రామ రైతులు నాయకులు పాల్గొనడం జరిగింది.

బాబు, పవన్ నాయకత్వంలో ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలు

## పింఛన్ పంపిణీలో పాల్గొనడం ఆనందంగా ఉంది

- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

దేశంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మంగళవారం శ్రీనివాసరావుతోట, రామానామక్షేత్రం, కార్మికుల కాలనీలలో సచివాలయం సిబ్బందితో కలిసి సామాజిక పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెలా తెల్లవారక ముందే పెంచిన పింఛన్‌లను అందచేస్తుందన్నారు. అవ్వా తాతలకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు బలమైన ఆర్థిక భద్రత కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల హామీలతో పాటూ మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు చంద్రబాబు, పవన్‌లు కృషి చేస్తున్నారని, ప్రత్యేక ప్రణాళికలు వేస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ చేసిన గాయాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటు ఒదన్నారు. మోదీ సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారని అనందాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తుపాకుల బ్రాహ్మిని, వరలక్ష్మి, అనూష, బుల్లి, ప్రభు, చారీ , కుమారస్వామి, పల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిదానంపాటి లక్ష్మి దేవస్థాన వార్షికోత్సవం





**క్రోసూరు, మేజర్ న్యూస్**

మండలంలోని విప్పర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నిదానంపాటి లక్ష్మి అమ్మవారి దేవస్థాన వార్షికోత్సవ వేడుకలు జరగనునన్నట్లు ఆలయ పూజారి వీరంకి వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా గణపతి హెూమం, సుదర్శన హెూమంతో పాటు పలు హెూమపూజలు, బోనాల ఊరేగింపు జరుగుతాయాన్నారు. జానపద నృత్యాలు, డప్పుల కార్యక్రమం, కోలాట ప్రదర్శన, విచిత్ర వేశాధారణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేడుకలుకు శ్రీరామ జన్మభూమి తీర్ధ ట్రస్ట్ సభ్యులు స్వామి వాసుదేవానంద సరస్వతిజీ మహారాజ్, బ్రహ్మానంద సరస్వతి మహారాజ్, తాళ్లయపాలెం పీఠధిపతులు శివస్వామి హాజరవుతారన్నారు. అన్నీ గ్రామాల భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేయాలని కోరారు. భక్తులుకు అన్నసమారాధన జరుగుతుందని తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాల్వలో కురుకుపోయిన ట్రాక్టర్

**క్రోసూరు, మేజర్ న్యూస్**



పొలాన్ని దున్నుకుందామని ట్రాక్టర్‌తో వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి డొంక పక్కనున్న కాల్వలోకి కూరుకుపోయిన సంఘటన మండలంలోని విప్పర్ల గ్రామంలో చోటుచేసుకుంది. కాగా ఈ సంఘటనలో వాహన చోదకునికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. స్థానికులు స్పందించి మరో భారీ వాహన సాయంతో కాల్వ లో కూరుకుపోయిన ట్రాక్టర్ ను బయటకు తీసే ప్రయత్నం చేసారు.

## రెండు గ్రామాలలో వ్యవసాయ శాఖ అవగాహన సదస్సులు

**క్రోసూరు, మేజర్ న్యూస్**



మండలంలోని దొడ్లేరు, అనంతవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయధికారి వేణుగోపాల్ హాజరై రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలు, వాటి వివరాలు గురించి తెలియజేయడం జరిగింది.రైతు సేవా కేంద్రాలలో వరి 75 కిలోల బస్తా కనీస మద్దతు ధర రూ.1740/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, దీనికి రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉంటుందన్నారు. రైతులకు పలు సూచనలు తెలియజేసారు. ఈ రబీ సీజన్ నుండి రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం ను వారే చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. దీనికి గాను బ్యాంకులో రుణం తీసుకున్న రైతులకు బ్యాంకు వారు ప్రీమియం రుసుమును పట్టుకొని మిగిలిన రుసుమును ఇచ్చెదరన్నారు. రబీ పంటలు వేసిన రైతులు వారి పంటల నమోదు కొరకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించవలెనుని తెలిపారు. తదుపరి సాగులో ఉన్న మిరప పంటలో రైతులకు సస్యరక్షణ చర్యలను గురించి తెలియజేయడం జరిగిందన్నారు. సూక్ష్మ పోషక లోపాల సవరణకు సూక్ష్మ పోషక ఎరువుల మిశ్రమాన్ని లీటరు నీటికి 2.5 గ్రాములు చొప్పున నెలకు ఒకసారి పైరుపై పిచికారి చేయాలని పేర్కొన్నారు. తామర పురుగులు ఆశించిన ఆకులు అంచుల వెంబడి పైకి ముడుచుకుంటాయన్నారు. నివారణకు లీటర్ నీటికి అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2 మీ. లీ. లేదా డయాఫెన్ తయురాన్ 1.25 గ్రా. చొప్పున పై మందులను మార్చి మార్చి పిచికారి చేయాలని కోరారు. రసం పీల్చు పురుగుల సమగ్ర నివారణకు పంటలో అడుగు ఎత్తులో ఎకరాకు 10 పసుపు రంగు జిగురు అట్టలు మరియు 10 నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది దివ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు గా పని చేస్తున్నారని వారికి అవసరమైన అన్ని సందర్భాల్లోనూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం గుంటూరు జిల్లా క్యాలెండర్‌ను గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి పి.అమ్మయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు షఫీ అహ్మద్, బి.భాస్కర్, జాయింట్ సెక్రెటరీ భరత్ కుమార్,గోపీనాయక్, శామ్యూల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జివిఆర్ శేషారావు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండల అధ్యక్షులుగా తిరుమలరావు ఏకగ్రీవ ఎన్నిక



**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాలుగవ మండల బిజెపి అధ్యక్షులుగా వక్కలగడ్డ తిరుమలరావును బూత్ కమిటీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అరండల్ పేట ఆరో లైన్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎన్నిక కార్యక్రమం మంగళవారం నాలుగవ మండల మాజీ అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి ఎన్నికల సహ అధికారిగా నేరెళ్ల మాధవరావు, మండల ఎన్నికల అధికారి పాలపాటి రవికుమార్, సహ అధికారి వెలగలేటి గంగాధర్‌లు వ్యవహరించారు. బూత్ అధ్యక్షులు పద్మనాభుని మంగేశ్వరరావు, చేగు నాగేశ్వరరావులు తిరుమల రావు పేరును ప్రతి పాదించగా మిగిలిన సభ్యులు తిరుమలరావును మండల అధ్యక్షులుగా బలపరిచారు. అనంతరం తిరుమలరావును దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి తిరుపతిరావు, బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య, దారా అంబేద్కర్, దర్శనం శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ, లాలా స్వాతి, గురుదేవరాయులు, కేసానుపల్లి తిరుమలరావు, తాడికొండ కృష్ణమూర్తి, మందలపు సురేష్, పద్మనాభుని రమాదేవి, బూసి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్**




స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గీతాంజలి స్కూల్స్ ప్రిన్సిపాల్ టి. కృష్ణవేణి చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ విద్యార్థులు క్రొత్త సంవత్సరంలో మంచి అలవాటులను అలవర్చుకొని విద్యలో ముందుకు సాగాలి అని మంచి మార్కులతో రాణిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకు రావాలి అని కోరారు. అనంతరం చిన్నారులు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన న్యూ ఇయర్ రంగవల్లులు చూపరులను అలరించాయి. ఈ వేడుకలు నందు గీతాంజలి స్కూల్స్ కరస్పాండంట్ వై. యల్. కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**★ప్రైవేటీకరణ విధానాలు విరమించుకోవాలి ★ సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మయ్య**

**గుంటూరు మేజర్ న్యూస్ :** చండీఘర్ డిస్కం విద్యుత్, ఉత్తర ప్రదేశ్ విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన బాట పట్టిన ఉద్యోగ కార్మికులకు సిఐటియు సంఘీభావం తెలుపుతూ రాష్ట్రంలో అదానితో కుదుర్చుకున్న అన్ని రకాల విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సంగడిగుంట విద్యుత్ భవన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమం కు బి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా చండీఘర్‌లో విద్యుత్ ప్రైవేట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారన్నారు. లాభాల బాటలో నడుస్తున్న డిస్కమును ప్రైవేటీకరణ చేపట్టేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గతంలో జమ్మూ కాశ్మీర్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడే ప్రైవేటీకరణ తిప్పి కొట్టారన్నారు. నేడు చండీఘర్‌తో పాటుగా యూపీ తెలంగాణ హర్యానా హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో వ్యతిరేకంగా ఉద్యోగ కార్మికులందరూ సమ్మె పట్టబోతున్నారని అన్నారు. డిసెంబర్ 25వ తారీఖున




చండీఘర్లో మహా ర్యాలీని నిర్వహించారన్నారు. ఈ రోజు తో విద్యుత్ డిస్కం ఆస్తులు మొత్తం అప్పజెప్పకపోతే ప్రైవేటీకరిస్తామని ఏదైతే ఆదేశాలు ఇచ్చారో ఆదేశాలు వెనక్కి తీసుకోపోతే జనవరి 1వ తారీకు నుండి నిరవధిక సమ్మెకు కార్మిక వర్గం దిగ్గబోతున్నారని వారికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రైవేటీకరణ విధానాలు అమలు జరుపుతున్నారని, ఇప్పటికే స్మార్ట్ మీటర్లు , సెకీలో అదానీ అవినీతి జరిగిందని హిడన్ బర్గ్ నివేదిక బయట పెడితే దానిపై అధికార ప్రతిపక్షాలు మాట్లాడటం లేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని పగలగొట్టమని గతంలో లోకేష్ ఆదేశాలు జారీ చేశారని మరి ఇప్పుడు వాడవాడలా బిగిస్తుంటే వాటిపై నోరు మెదపట్లేదు అన్నారు.

తక్షణమే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అదానీతో కుదుర్చుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శులు కె శ్రీనివాసరావు ,బి ముత్యాలరావు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాం ప్రభాకర్, చెన్నకేశవులు,ఏం చిట్టీ, షేక్ ఖాసిం వలి, షేక్ మస్తాన్ వలీ, చింతల శ్రీనివాసరావు, కె రాంబాబు ప్రజాసంఘాల నాయకులు వై కృష్ణ కాంత్, ఏ యశ్వంత్, నాగరాజు, శ్రీనివాసరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిమిషన్‌లో దొడ్లేరు విద్యార్థుల ప్రతిభ



**క్రోసూరు, మేజర్ న్యూస్**

మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా మంగళవారం జరిగిన క్రోసూరు మండలంలో వివిధ స్కూల్స్ నుంచి సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎగ్జిబిషన్లో భాగంగా మొదటి మరియు రెండవ స్థానంలో దొడ్లేరు జడ్పీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. రేపు జనవరి 4వ తేదిన జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు మన దొడ్లేరు విద్యార్థులు షేక్ ఆబిద్ హుస్సేన్, షేక్ జాఫర్ సాదిక్, పళ్ళ శ్రీలక్ష్మి, పగడాల చైతన్య ఎంపిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రోసూరు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు ఒకేషనల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థి



**పెదకాకాని మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకాకాని సెయింట్ జోసెఫ్ (సీబీఎస్ సి) పాఠశాలలో 7వ తరగతి, చదువుతున్న విద్యార్థి షేక్. అబ్దుల్ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సంధ్యారాణి తెలిపారు. గుంటూరులో జరిగిన స్కేటింగ్ పోటీలలో విజేతగా ప్రథమ బహుమతి పొందినట్లు తెలిపారు. జనవరి 10,11 తేదీలలో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు**



గుంటూరు నగర ప్రజలకు నూతన (2025) సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ కొత్త సంవత్సరం మీ అందరికి మంచి జరగాలని, మీ కలలు నిజం కావాలని, సంతోషం, శాంతి, అదృష్టం, అన్ని శుభాలు జరగాలని, ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరం హాయిగా ఉండాలని 2025 నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

**వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరి కలలు నెరవేరి, ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. 2025 అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సుఖ, శాంతులు, సమృద్ధిలు అందించాలన్నదే తన నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పేర్కొన్నారు. నవ్యాంధ్ర నిర్మాణ శ్రామికుడు సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి కోసం అందరు కలిసి కట్టుగా పనిచేద్దామని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చీఫ్ విప్ జీవీ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుది, తనది ఒకటే లక్ష్యమని, పంట పొలాలు పచ్చగా ఉండాలి, ప్రతి ఒక్క లోగిలి ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలన్నారు. అలానే అమరావతి, పోలవరం, నదుల అనుసంధానం పూర్తయి రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రగామిగా నిలవాలి. ప్రపంచంలోనే ఆంధ్రుల ఖ్యాతి రెపరెపలాడాలని కోరుకుంటన్నా అంటూ వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కొత్త ఏడాది ఎన్నో కొత్త అవకాశాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలువైపులా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ కొత్త ఏడాదిని ఉత్సాహంగా స్వాగతిద్దాం పిలుపునిచ్చారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

## అనధికార నీటి విక్రయాలకు అడ్డుకట్ట వేయకుంటే చర్యలు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో త్రాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనధికార నీటి విక్రయాలకు అడ్డుకట్ట వేయకుంటే చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ లాడ్జి సెంటర్ లోని హెచ్ఎల్ఆర్ ట్యాంక్, ఎస్వీఎన్ కాలనీ, జెకెసి కాలేజి రోడ్, శ్యామలా నగర తదితర ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెచ్ఎల్ఆర్ లో నెహ్రు నగర్ రిజర్వాయర్ నుండి వస్తున్ననీరు, ఇక్కడి నుండి ఇతర ప్రాంతాల రిజర్వాయర్లకు సరఫరాని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా విభాగ సిబ్బంది హాజరుని పరిశీలించి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఇతరులు రిజర్వాయర్ పరిసరాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా ట్యాంకర్ల రిజిస్టర్ ని తనిఖీ చేసి, అనధికార నీటి విక్రయాలకు చెక్ పెట్టాలని, నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జెకెసి కాలేజ్ రోడ్ ని పరిశీలించి, సెంటర్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని, మార్కింగ్ చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, ఇంటింటి చెత్త సేకరణ, గ్యాంగ్ వర్క్ ద్వారా డ్రైన్లు క్లీన్ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శ్యామల నగర్ లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాన్ని పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు, ర్యాంప్ లు, డ్రైన్ల పై ఆక్రమణలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కృష్ణ నగర్ లో మున్సిపల్ స్కూల్ ని పరిశీలించి, స్కూల్ మరమత్తుల వివరాలు తెలుసుకున్నారు. పర్యటనలో కార్పొరేటర్ ఈ.వరప్రసాద్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు రమేష్ బాబు, శ్రీనివాసరావు, మధుసూధన్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వెంకటరమణ సేవలు ప్రశంసనీయం



తెనాలి, మేజర్ న్యూస్ స్థానిక కొత్తపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ రామిశెట్టి వెంకట రమణ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది ఆయనకు వీడ్కోలు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వెస్ట్ సబ్ రిజిస్ట్రార్ బుచ్చిరాజు, సీనియర్ దస్తావేజు లేఖరి వజ్రాల రామలింగాచారి, పలువురు డాక్యుమెంట్ రైటర్లు తదితర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## 7 వరకే కుల గణన జాబితాపై సవరణల గడువు

### : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం ఆఖరి రోజు అని గతంలో ప్రకటించామని, ప్రజలకు మరింత గడువు ఇచ్చేందుకు ప్రభుత్వం జనవరి 7 వరకు పొడిగించిందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పూర్తి అయిన కుల గణన జాబితాలను ఈ నెల 26న నగరంలోని 206 వార్డ్ సచివాలయాల నోటీసు బోర్డ్ ల్లో సందర్శనార్ధం ప్రకటించామని తెలిపారు. నగర ప్రజలు సర్వే రిపోర్ట్ లోని తమ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు లేదా సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా లేదా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా జనవరి 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జాబితాలో తమ వివరాలను సమగ్రంగా ఉండేలా చూసుకోవచ్చని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన గూడూరు ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంగళవారం. డిఆర్డిఏ పిడి టీవీ విజయలక్ష్మి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఎంపీపీ షేక్ జబీన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. పింఛన్‌తో పాటుగా నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని అధికారులు నాయకులతో కలిసి తెల్లవారు జామునే పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ పిడి టీవీ విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, ఎంపీపీ షేక్ జబీన్ దుగ్గిరాల పంచాయతీ సెక్రెటరీ కె. వివేకానంద నియోజకవర్గం ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు , సర్పంచ్ చిలువూరు మాణిక్యం, మరియ రోజమ్మ, తోటకూర సీతారామయ్య, శంకర్ నాయక్, చిరంజీవి, సిలువూరు పంచాయతీ సెక్రెటరీ శరత్, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ రెవెన్యూ సదస్సులు

**క్రోసూరు, మేజర్ న్యూస్**



పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపుమేరకు అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును అచ్చంపేట మండల డిప్యూటీ తాసిల్దార్ సునీత నిర్వహించినారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంను విఆర్ఓ రాధాకృష్ణ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కరించే అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్క రైతు సమస్యలను పరిష్కరించు కోవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏకుల రాములమ్మ నీలాంబరం, అంబడిపూడి నీటి సంఘం అధ్యక్షులు తాళ్లూరు మురళీకృష్ణ, బోడేపూడి రవితేజ, మండల రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయ అధికారులు, వెల్ఫేర్అసిస్టెంట్ నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దుగ్గిరాల మండలంలో**



రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని దుగ్గిరాల తాసిల్దార్ ఐ. సునీత అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సదస్సుల్లో దుగ్గిరాల మండలంలో కొనసాగుతున్నాయనీ ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు సదస్సులు జరుగుతున్నాయని వాటిని వినియోగించుకోవాలి అన్నారు. దీనిలో భాగంగా మంగళవారం మండలంలోని పెదపాలెం గ్రామ సచివాలయం నందు మండల అధికారులు సదస్సు నిర్వహించారు. మండలంలోని 14 గ్రామాలకు గాను 11 గ్రామాల్లో రైతు సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు .రైతుల తమ సమస్యలను పరిష్కరించే దిశగా అర్జీలను స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు నిర్వహించిన సదస్సుల్లో 137 అర్జీలు వచ్చాయన్నారు. ఈ అర్జీలు కు సంబంధించి . జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గోపాల్ రావు ,ఆర్ఐ త్రివేణి, వీఆర్వో శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ సంధ్యారాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీని సందర్శించిన నంబూరు హై స్కూల్ విద్యార్థులు

**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగంలోని ప్రయోగశాలలను నంబూరుకు చెందిన ఎస్ పి వి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ఇండస్ట్రియల్ విజిట్ (ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రేడ్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్) చేశారు. అందులో భాగంగా మెకానికల్ వర్క్ షాప్ ,మెషిన్ షాప్, ఐ సి ఇంజన్స్ ల్యాబ్, డ్రోన్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్ ,మైక్రో ప్రాసెసింగ్ ల్యాబ్, బేసిక్ ఎలక్ట్రికల్ ల్యాబ్, ఎలక్ట్రికల్ మిషన్స్ ల్యాబ్ లను సందర్శించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పరికరాలను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. సందర్శన ఎంతో సంతోషంగా విజ్ఞాన దాయకంగా ఉందని తెలియజేశారు .సందర్శనకు అనుమతి మంజూరు చేసిన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర రావు, రెక్టార్ ప్రొఫెసర్ రత్న షీలామణి, , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సహకరించిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్దయ్య, సహాయ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. గోపీకృష్ణ ,డాక్టర్ ఎం చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ మహమ్మద్ , ఎలక్ట్రానిక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రతిభ, మెకానికల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ తిరుమల్ రావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్పీవీ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు రాచర్ల శ్రీను, షేక్ బాజీ, మున్ని, సుజాత లు విద్యార్థులను పర్యవేక్షించారు.

# హౌసింగ్ లే అవుట్స్‌ల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం కావాలి

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం కావాలని, ఎమినిటి కార్యదర్శులు లబ్ధిదారులతో జియోట్యాగ్ చేయించడంలో చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్స్ వారీగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను లే అవుట్ల వారీగా ఎమినిటి కార్యదర్శులను, కాంట్రాక్టర్లను అడిగి తెల్సుకొని, మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్స్ ల్లో

**ఎమినిటి కార్యదర్శులకు కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు**



ఇళ్ళ నిర్మాణపనులు కాంట్రాక్టర్ల వారీగా ఇచ్చిన టైం లైన్ మేరకు జరగాలని, నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు ఇచ్చిన టైం లైన్ మేరకు పనులు పూర్తి చేయాలన్నారు. ఇళ్ళ నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ కు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు కూడా త్వరగా చేసుకునేలా ఎమినిటి కార్యదర్శులు తోడ్పాటుని అందించాలన్నారు. ప్రతి లే అవుట్ లో ఇళ్ళ నిర్మాణ పనులపై నోడల్ అధికారులు కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. లే అవుట్ ల వారిగా ఎప్పటికప్పుడు పనుల పురోగతి పై నివేదిక ఇవ్వాలని, అధికారులు సమన్వయంతో పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నిర్మాణ పనులు పూర్తి అయిన వాటికి సంబందించి బిల్లుల ఆన్ లైన్ ఎమినిటి కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు చేయాలని, జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, హౌసింగ్ పిడి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, హౌసింగ్ ఈఈ శంకర్రావు, ఉపా సెల్ పిఓ రామారావు, డిఈఈలు, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

## టీచర్స్ అందరూ పూర్తిగా సమన్వయంతో పనిచేయాలి

**సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి**



**గుంటూరు మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మెంబర్స్ కు ఎస్ ఎంసి బాధ్యతలకు సంబంధించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం గుంటూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చౌత్రానందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎస్ఎంసి సభ్యులు, టీచర్స్ అందరు పూర్తిగా సమన్వయంతో పనిచేస్తూ పాఠశాలకు సంబంధించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. వీటికి సంబంధించి రాష్ట్ర సమగ్ర శిక్ష అనేక రకాల ట్రైనింగ్ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుందని వాటన్నిటిని కూడా ఉపాధ్యాయులు వినియోగించుకొని పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఖాసిం , డి ఆర్ పి లు ప్రసాద్ , ఏడుకొండలు , జాకబ్ తది తరులు పాల్గొనడం జరిగింది.

## సమస్యలు పరిష్కరించండి

**ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్**



**దాచేపల్లి మేజర్ న్యూస్**

దాచేపల్లి మంగళవారంజరిగిన దాచేపల్లి నగర పంచాయతీ సర్వ సభ్య సమావేశంలో పలు సమస్య లను ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ ప్రస్తావించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లను నియమించాలి. దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని 45 శాతం భూమి 22 ఏ జాబితాలో ఉందని దాని నుండి తొలగించి గ్రామ కంఠంలో సర్వే నెంబర్లను కలపాలి. అనిఇండ్ల నుండి వచ్చే వ్యర్థాలను తీసుకువెళ్లడానికి నూతన ట్రాక్టర్లు కొనుగోలు చేయాలిఅని దాచేపల్లి బస్టాండ్ సెంటర్లో టాయిలెట్ల నిర్మాణం పలు సమస్యలను నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారిని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### వినుకొండ ప్రజలకు తెలియజేసిన మున్సిపల్ కమిషనర్



చీకటి వెలుగుల గమనం ఎంత నిర్ద్వందమో పాత పోకడ కొత్త రాకడ అంతే అనివార్యమనీ గడిచిన కాలం అనుభవాలతో మీ జీవితాలను మెరుగు పరచుకుంటూ కష్టాలనైనా, భాగ్యాలనైనా సాంఘికంగా పంచుకుంటూ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సౌభాగ్యాలతో, ఆరోగ్యంగా,ఆర్థికంగా, బలంగా పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలని కోరుకుంటూ పట్టణ ప్రజలకు మునిసిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ జంగా



దాచేపల్లి పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న ఈ శుభ తరుణంలో 2024లో ఎన్నో అద్భుతాలు జరిగాయని, 2025లో మన పల్నాడు ప్రాంతం బాగా అభివృద్ధి చెంది సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రతి ఒక్క కుటుంబం సుఖ సంతోషా లతో ఆనందాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గురజాల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు శాసనమండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి తెలియజేశారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు: డా.చింతలపూడి అశోక్ కుమార్



పిడుగురాళ్ల: పల్నాడు హాస్పిటల్ అధినేత డా. చింతలపూడి అశోక్ కుమార్ గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్క కుటుంబంలో ఆయిరా ఆరోగ్యాలతో పాటు సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నాను, ముఖ్యంగా మన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ నూతన సంవత్సరం నూతన ఉత్సాహం నింపాలని కోరుకుంటున్నాను,

### ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని**



పిడుగురాళ్ల: గురజాల నియోజక వర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివా సరావు, గురజాల నియోజకవర్గ ప్రజ లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 2025 సంవత్సరం అందరికీ బాగుండాలని, కొత్త సంవత్స రంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అన్ని వర్గాలకు చెందిన ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పిడుగురాళ్ల మండలంలో ..**



పిడుగురాళ్ల రూరల్ మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల రూరల్ గ్రామాల నందు డిసెంబర్ 31 మంగళవారం ఉదయం 5 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### 17,18 వార్డు లల్లో పించన్ పంపిణీ కార్యక్రమం



పిడుగురాళ్ల పట్టణంలోని పాత మాదిగ పల్లె 17,18, వార్డులలో నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీకి సంబంధించి గురజాల శాసనసభ్యులుయ రపతినేని శ్రీనివాసరావు, సూచనల మేరకు 1.1.2025 తేదీన ఇవ్వవలసిన పెన్షన్లు ఒకరోజు ముందుగానే 31. 12. 2024 వతేదీనమంగళవారం ఉదయం తెల్లవారుజామున పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు తో పాటు వార్డు ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలు,కన్వీనర్లు, పదవ సచివాలయం సిబ్బంది అడ్మిన్ తేజ మున్సిపల్ సిబ్బంది, ఎన్డీఏ కూటమి సభ్యులు అందరు పాల్గొనడంజరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గురజాల ఎమ్మెల్యే యరపతి శ్రీనివాసరావు తరఫున అందరికీ పిడుగురాళ్ల పట్టణ అధికార ప్రతినిధి మందా డేవిడ్ ధన్యవాదాలు తెలిపారు...సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ విధానం

### మాచవరం మండలంలో 95% పెన్షన్ పంపిణీ...



మాచవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 90 శాతం పంపిణీ పూర్తి అయ్యాయని ఇన్చార్జి ఎంపీడీవో డి వెంగళరావు తెలిపారు. జనవరి పెన్షన్లు ఒకరోజు ముందుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రమైన మాచవరంలో కొత్త పెన్షన్ ను మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్ చేతుల మీదగా పంపిణీ చేయించారు. మండల స్థాయి అధికారులను గ్రామాలు కేటాయించి, సచివాలయం సిబ్బందితో అందరికీ పెన్షన్లు సకాలంలో అందే విధంగా చూడడం జరిగింది.ఇటీవల శివరాత్రి వెంకటేశ్వర్లు పెన్షన్ లబ్ధిదారుడు మృతి చెందగా అతను భార్యకు కొత్తగా పెన్షన్ వెంటనే మంజూరు అయింది. ఇటీవల ముఖ్యమంత్రి ఇచ్చిన జీవో ప్రకారం భర్తకు పెన్షన్ వస్తుండగా భర్త మరణించినట్లయితే భార్యకి ఆ పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని జీవో రావడంతో ఆమెకు పెన్షన్ మంజూరు అయింది. పెన్షన్ అందించిన వారిలో మాచవరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది సైదా తదితరులు పాల్గొన్నారు.

### తెనాలిలోని మంత్రి నాదెండ్ల మనోహర్ పెన్షన్లు పంపిణీ..



ప్రణాళిక బద్ధమైన సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నందివెలుగు గ్రామం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. తొలుత నందివెలుగు గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నందివెలుగు గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.గ్రామంలో ఇటీవల భర్త చనిపోయిన పలువురు మహిళలకు తొలిసారిగా స్పౌస్ పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని జనవరి రెండో తేదీ నుండి వారోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధూళిపాల పవన్ కుమార్, ఎంపీడీవో అత్తోట దీప్తి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 3,4,5, వార్డు లలో పర్యటించి ఫెంక్షన్ పంపిణీ తీరును పరిశీలించి, లబ్ధిదారులకు ఫెంక్షన్ అందజేశారు. అదేవిధంగా, గాంధీ ఇర్విన్ పార్క్, కవిరాజ పార్క్ లను పరిశీలించారు. కవిరాజ పార్క్ అభివృద్ధికి 20 లక్షల నిధులు కేటాయించి, అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో, రైతులకు అవసరమైన ఎరువులు, సకాలంలో పంపిణీ జరగక పోవడంపై ఆరా తీశారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని, ఎరువులు పంపిణి విషయంలో, జాప్యం లేకుండా చూస్తామన్నారు. ఆయన వెంట వివిధ విభాగాల అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## వైభవంగా సాగుతోన్న ధనుర్మాస మహోత్సవాలు



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాల యంలో ఈనెల 16వ తేదీ నుండి జరుగుతున్న ధనుర్మాస మహోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి త్రిదండి చిన్ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరుగుతున్నట్టు వంటి ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా 16వ రోజు మంగళవారం 16వ పాశురాన్ని శ్రీ స్వామి వారు వివరించారు. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ మెడికల్ బోర్డు చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ రావు విచ్చేసి స్వామి వారి మంగళశాసనాలు అందుకున్నారు.. అనంతరం చిన జీయర్ స్వామి మంతెన సత్యనారాయణరాజు ప్రకృతి వైద్యశాలకు విచ్చేసి సత్యనారాయణ దంపతులకు మంగళశాసనం అందించారు.

# 4న విజ్ఞాన్స్ వర్సిటీలో అభ్యుదయ రైతుల పురస్కారాలు-2025

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జనవరి 4న విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరియు రైతు నేస్తం ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు "అభ్యుదయ రైతుల పురస్కారాలు%-%2025" పేరుతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "అభ్యుదయ రైతుల పురస్కారాలు%-%2025" గోడపత్రికను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ%-% వ్యవసాయ సంచాలకులు ఎస్. డిల్లీ రావు, ఐఏఎస్ హాజరవుతున్నారని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వ్యవసాయ రంగంలో విశేషంగా దిగుబడిని సాధిస్తున్న ప్రతిభావంతులైన 250 మంది అభ్యుదయ రైతు దంపతులను ఎంపిక చేసి సంక్రాంతి సంబరాల్లో భాగంగా "అభ్యుదయ రైతుల పురస్కారాలు%-%2025" పేరిట సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# నగర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్** : 2024 ఏడాదిలో గుంటూరు నగరపాలక సంస్థ ప్రజలకు అందించిన సేవలు, చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు వెల్లడించారు. 2024 ఏడాది ముగింపు సందర్భంగా నగరపాలన పరిస్థితులను సవివరంగా మంగళవారం విలేకరులకు తెలిపారు. గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు నగర వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొత్త సంవత్సరం మరింత ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నూతన ఏడాది మరింత మెరుగైన సేవలు, విస్తృత స్థాయి అభివృద్ధి పనులకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. జీఎంసీ తన ప్రజా సేవల నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సేవల పర్యవేక్షణలో పారదర్శకత,బాధ్యత కలిగి ఉండేందుకు చేపట్టిన చర్యలను వివరించారు.

**కాల్ సెంటర్ ద్వారా అందిన ఫిర్యాదులు:**

మొత్తం 4,479 ఫిర్యాదులు నమోదయ్యాయి, ఇవి ఈ విధంగా విభజించబడ్డాయి:

వీధి విద్యుత్ సమస్యలు: 2,259
పారిశుద్ధ్య సమస్యలు: 1,435
నీటి సరఫరా సమస్యలు: 646
పట్టణ ప్రణాళిక సంబంధిత సమస్యలు: 139
పి.జి.ఆర్.ఎస్. (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్):

**పి.జి.ఆర్.ఎస్.ద్వారా 1,233 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి:**

పట్టణ ప్రణాళిక: 387
ఇంజనీరింగ్ సేవలు: 238
ప్రజా ఆరోగ్యం: 220
ఆదాయ సంబంధిత అంశాలు: 113



నీటి సరఫరా: 95
వీధి విద్యుత్: 48
ఇతర సమస్యలు: 132
మున్సిపల్ సేవలు అందించడం

**గత సంవత్సరంలో జీఎంసీ మొత్తం 17,930 సేవలను ప్రజలకు అందించింది. ఇవి ఈ విధంగా ఉన్నాయి:**

2,127 ఆస్తి పన్ను విభజనలు
6,379 కొత్త పన్ను అంచనాలు
3,844 వ్యాపార లైసెన్స్ పునరుద్ధరణలు
2,903 మ్యూటేషన్ దరఖాస్తులు
1,966 కొత్త నీటి కనెక్షన్లు

**అభివృద్ధి ప్రాజెక్టులు**

కమిషనర్ మొత్తం 423 నిర్మాణ పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయని తెలిపారు, వీటిలో రోడ్లు, డ్రైన్లు, ప్యాచ్ వర్క్, పార్కుల అభివృద్ధి ఉన్నాయి. ఇవి 112.09 కిలోమీటర్ల రోడ్లను కవర్ చేస్తాయి. రూ.168.16 కోట్లు వ్యయంతో పూర్తి అవుతాయి.

అదనంగా, 833 నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి, వీటికి రూ.287.35 కోట్లు ఖర్చు అవుతుంది.

2025కి లక్ష్యాలను, పట్టణ అభివృద్ధి లక్ష్యాలను కమిషనర్ వివరించారు.

తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం.
100 శాతం చెత్త సేకరణ.
నీటి సరఫరాలో 100 శాతం నాణ్యత.
నాణ్యమైన రోడ్ల నిర్వహణ.
డ్రైన్ల డీ-సిల్టింగ్ పూర్తి.
కమాండ్, కంట్రోల్ రూమ్ స్థాపన.
ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాట్లు.
ప్లాస్టిక్ నిషేధం.
మానవ వనరుల, వాహనాల బలోపేతం.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇ.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777



ఆధునిక మాంసశాశనశాల నిర్మాణం.
బయో-సి ఎన్ జి  ప్లాంట్ల అభివృద్ధి.
ఆక్రమణల తొలగింపు.
ఆదాయ నెట్‌వర్క్ విస్తరణ.
వీధి వ్యాపారులకు జోన్ల ఏర్పాటు.
రాత్రి ఫుడ్ స్ట్రీట్ పాయింట్లు.
సౌర శక్తి ప్రోత్సాహం.
ఇంటి, కమ్యూనిటీ కంపోస్టింగ్.
జీఎంసీ  ఆస్తుల వినియోగం.
రోడ్ల అప్‌గ్రేడేషన్.
రోడ్ల విస్తరణ.

కమిషనర్ సందేశం

ఈ పథకాల విజయానికి ప్రజల సహకారం కీలకమని కమిషనర్ పిలుపునిచ్చారు. "మనం కలసికట్టుగా గుంటూరును శుభ్రమైన, ఆకర్షణీయమైన,అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుదాం" అని అన్నారు.

ఈ లక్ష్యాలను సాధించడం ద్వారా గుంటూరును పట్టణ అభివృద్ధిలో మోడల్ సిటీగా నిలిపే దిశగా కృషి చేస్తుందని వెల్లడించారు.